# చెప్పుకోండి చూద్దాం!

1. ఒక కుటుంబము (తల్లి, తండ్రి, ఇద్దరు పిల్లలు) ఊరికి బయలుదేరింది. అయితే వారు చేరవలసిన ఊరికి పడవలో వెళ్ళాలి. పడవలో బరువు 100 కిలోలకు మించరాదు. తండ్రి 80 కిలోలు, తల్లి 70 కిలోలు, పిల్లలు వరుసగా 50, 40 కిలోల బరువు ఉన్నారు. అదృష్టవశాత్తు వారు నలుగురికీ పడవ నడపడం వచ్చు. అయితే అందరూ నదిని దాటడం ఎలా? వివరముగా చెప్పండి.

2. ఒక కప్ప 15 అడుగుల లోతున్న ఒక బావిలోనుండి బయటికి రావడానికి ప్రయత్నిస్తోంది. అది ఎగిరిన ప్రతిసారి 3 అడుగులు పైకి వెళ్ళి, 2 అడుగులు క్రిందికి జారిపోతున్నాది. అయితే అది ఎన్ని సార్లు ఎగిరితే పైకి చేరుకుంటుంది?

3. తొమ్మిది నాణెములను వరుసకు 3 ఉండేటట్లు 10 వరుసలలో పేర్చగలరా?

4. ఒక యజమాని, ఉద్యోగుల మధ్య ఒక పని 15 రోజులలో పూర్తి చేయడానికి ఒడంబడిక కుదిరింది. అయితే పనిచేసిన ప్రతి రోజుకు యజమాని 200 రూపాయలను చెల్లించేటట్లు, పనికి హాజరు కాని ప్రతి రోజుకు ఉద్యోగి 300 రూపాయల జరిమానా చెల్లించాలని ఒప్పందము. 15 రోజుల తరువాత ఆ ఉద్యోగికి పైసా కూడా దక్కలేదు. యజమానికీ పైసా ముట్టలేదు, పైసా ఖర్చూ లేదు. అయితే ఆ ఉద్యోగి ఎన్ని రోజులు పనికి హాజరు కాలేదు?

5. ఒక వర్తకుని దగ్గర కొన్ని గుఱ్ఱములున్నాయి. అతని చివరి రోజులలో వాటిని తన కుమారులకు ముగ్గురికీ పంపకము చేసాడు. పెద్దవానికి సగము, రెండవవానికి మిగిలిన వాటిలో మూడవ వంతు, మూడవవానికి మిగిలినవాటిలో 3/4వ వంతు ఇచ్చి మిగిలిన వాటిని ఓ ధర్మసత్రమునకు దానముగా వీలు వ్రాసెను. ఇవ్విధముగా పంచగా 2 గుఱ్ఱములు ధర్మసత్రమునకు దక్కెను. అయినచో ఆ వర్తకుని వద్ద ఉన్న గుఱ్ఱములు ఎన్ని? ఎవరి వాటా ఎన్ని గుఱ్ఱములు?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ జూన్ 15.